

రౌడీ రాముడు
కొంటె కృష్ణుడు
ఈస్ట్‌మన్ కలర్
యస్.టి. రామారావు
కె. రాఘవేంద్రరావు
చక్రవర్తి

తారాగణం :

విశ్వవిఖ్యాత నటసార్వభౌమ

డాక్టర్ యన్. టి. రామారావు

బాలకృష్ణ * రావు గోపాలరావు * మోహన్ ప్రసాద్

సత్యనారాయణ * ప్రసాదబాబు * కాంతారావు

శ్రీదేవి * పుష్పలత * జయమాలిని

రాజ్యలక్ష్మి * లత మొ॥ వారు

సాంకేతిక నిపుణులు :

కథ	జంధ్యాల - సత్యానంద్
మాటలు	జంధ్యాల
స్క్రీన్‌ప్లే	కె. రాఘవేంద్రరావు
పాటలు	వేటూరి సుందరరామమూర్తి
సంగీతం	చక్రవర్తి
గాయకులు	పి. సుశీల, యస్.పి. బాలసుబ్రహ్మణ్యం, వాణీ, రమేష్
కళ	స్టూడియో యూనిట్
ఛాయాగ్రహణం	కె. యస్. ప్రకాష్
ఎడిటర్	రవి
సౌండ్	రమణి
డాన్సు	సలీమ్
ప్రొడక్షన్ కంట్రోలర్	యన్. హరికృష్ణ
స్టూడియో	రామకృష్ణా సినీ స్టూడియోస్
లేబరేటరీ	ప్రసాద్ కలర్ లేబరేటరీ

నిర్మాత : **యన్.టి.రామారావు**

దర్శకత్వం : **కె.రాఘవేంద్రరావు**

ఈ చిత్రంలో మీకు కనిపించే కొన్ని పాత్రలు



మంచికి మిత్రుడు, చెడుకి శత్రువు- దేశద్రోహులు స్వాహా చేయబోయిన నిధినిక్షేపాలను ప్రభుత్వానికి స్వాధీన పరచి దుర్మార్గులను పట్టించి ప్రభుత్వ గౌరవాన్ని, ప్రజల అభిమానాన్ని, అందుకున్న వ్యక్తి

రౌడీరాముడు

రౌడీరాముడి గుండెని తెలగపిండిలా తినేసిన జవ్వని- ఏదో తుంటరి పని చేసి జైలుకు చేరుకోవాలని, జైలే శ్రీరామరక్ష అని నమ్మిన జైలుపక్షి-



ముత్తెం



స్పోర్ట్స్ ఛాంపియన్, పనిచేస్తున్న బ్యాంకికి గర్వకారకుడు కృష్ణ. ప్రేయసికోసం తనకు తెలియకుండానే దుర్మార్గుల చేతుల్లో చిక్కుకుని, రౌడీ రాముడి సాయంతో ఆటకట్టించి పోలీసులకు పట్టించిన సాహసి-

కొంటెకృష్ణుడు..

కృష్ణుడి మనసుదోచిన మరుమల్లె
మావయ్య దేవుడని నమ్మి, ఆయన
అసలు రూపాన్ని గ్రహించి, కృష్ణుడి
పక్షానచేరి ఆ ద్రోహికి తగిన గుణ
పాఠం చెప్పించిన యువతి- లక్ష్మి





రాజేంద్రప్రసాద్ ←

సత్యం →



వీళ్ళిద్దరు గురుశిష్యులు; గుడినిమింగెయ్యాలన్నది ఒకడిఆలోచన
గుడిని, లింగాన్ని మింగెయ్యాలనేది మరొకడి ఆలోచన___



గిరి ←

నారాయణ →



రాజేంద్రప్రసాద్ ఎత్తుకి ఎగిరిపోవాలన్నది గిరిప్రయత్నమైతే
గిరితోపాటు ఉంటూ అతన్ని మించిపోవాలన్నది నారాయణఆశ
వీరేకాక మరెందరో తారలు "రౌడీరాముడు-కొంటెకృష్ణుడు"లో
మీకు కనువిందు చేయనున్నారు___

❖ పాటలు ❖

రచన: | పాట - 1 | పాడినవారు:
వేటూరి | | సుశీల, బాలసుబ్రహ్మణ్యం

అతడు : ఓ ... ఓ ... ఓ ... మై డార్లింగ్
అందాలనే అప్పిచ్చుకో ... కౌగిళ్ళలో కప్పేసుకో
ముద్దిచ్చినో ... మురిపించినో ... ॥ఓ॥

అతడు : రెప రెప లాడే వయసే చూస్తున్నా
రెప్పలు వేసే తాళం వింటున్నా
అవి కలిసి మెలిసి కవ్విస్తుంటే
కదం తొక్కనా ... పదం పాడనా
సుమలతా ... నా ప్రియలతా ...

ఆమె : కాశ్మీరంలో మందారాలు ... తెనుగు తోటలో శృంగారాలు
నీలో నాలో విరబూసే నువ్వే నువ్వే నువ్వే నా హీరో

అతడు : గజ్జల గుర్రం నడకే చూస్తున్నా
గజ గజ లాడే నడుమే చూస్తున్నా
పలికి పిస్తే కాలికి వేస్తుంటే
వయసు పొంగును వరస చూడనా
అయసుడా నా ప్రియ సఖా

ఆమె : విస్మకరాయలతో నిన్ను చూసినా విస్మృ తోటలో నిన్ను వేసినా
రేపూ మాపూ గిలి రేపే నువ్వే నువ్వే నా హీరో ॥ఓ॥

రచన:　　　　పాట - 2　　　　పాడినవారు:

వేటూరి　　　　సుశీల, బాలసుబ్రహ్మణ్యం

అతడు: ఓ లచ్చమ్మో...
కొంటె కోరికుంది చెప్పనా - మంట రేగుతుంటే ఆపనా...
కొత్త జోరువుంది చూపనా - కొండకోనలన్నీ దాటనా...
నిన్ను చూడగానే ఈడువచ్చి గోడదాటి దూకుతుంటే

ఆమె: ఓ బాలయ్యో...
కొంటె కోరికుంటే చెప్పకు - మంట రేపుతుంటే దాచకు
కొత్త జోరుమీద రేగకు - కొండలెక్కబోయి జారకు
నన్ను చూడగానే ఈడువచ్చి గోడదాటి దూకుతుంటే

అతడు: చలి చలి నవ్వుల సందడిలో - తెలి తెలి మంచులా పడుతుంటే
పగ్గమేసినా ఆగనంటుంటే - పక్కకొచ్చినా చాలదంటుంటే...

ఆమె: చెప్పకు చెప్పకు చెప్పకు చెప్పకు చెప్పకు
ఇప్పుడిప్పుడే కన్ను తెరిచిన కన్నెపిల్లవి
ఇరవైకిన్నా మూడు తక్కువ చిన్నపిల్లవి
బుగ్గలోన దాచుకున్న - మొగ్గలన్ని దోచుకున్న
పులకరింత పూతకొచ్చి - చిలక ముద్దు పెట్టుకుంటే

ఆమె: గిలి గిలి గింతల కౌగిలిలో - గిజ గిజ లాడిన పరువంలో
ఈడు జోడుతో గూడుకడుతుంటే - ఇద్దరొకటై ఉలిక్కి పడుతుంటే

అతడు: చెప్పనా చెప్పకు చెప్పకు చెప్పకు చెప్పకు
ఎప్పుడెప్పుడా అన్న వయసుకు కొత్తవాడివి
ఇప్పుడిప్పుడే అన్న వరసలో కొంటెవాడివి
ముద్దులోన అయ్యకన్న మూడు ఆకు లెక్కువున్న
ఘటమ్ములెన్నో చదివినోణ్ణి - సరసమున్న అందగాణ్ణి ॥ఓ లచ్చమ్మో॥

రచన: పాట - 3 పాడినవారు:
వేటూరి సుశీల, బాలసుబ్రహ్మణ్యం

అతడు : పప్పులో ఉప్పేసి తిరగమాత పెట్టినట్టు_గొప్పగా ఉన్నావె పిల్లో
నిన్నొదిలి వుండలేను - గడియైనా గడపలేను
ఘుమ ఘుమ ఘుమ ఘుమ గుమ్మెత్తి పోతుంటే

ఆమె : పప్పులో నెయ్యేసి కసాపిసా నమిలినట్టు_గొప్పగా వున్నావురయ్యో
గొడవేమో చూడలేను - గదియేమో తీయలేను
దడ దడ దడ దడ దండెత్తి వస్తుంటే...

అతడు బిర్రు బిర్రు పేంటు మీద - కిర్రు కిర్రు బూటువేసి
నువ్వు చరా చరా చరా చరా నడుస్తుంటే
తధిగిణతోం తధిగిణతోం తధిగిణతోం తధిగిణతోం
అన్నదీ వయసు ఉన్నదా మనసు

ఆమె : మనసుంది నీమీద అందగాడా మస్సైన మాటుంది సందకాడా
తధిగిణతోం తధిగిణతోం తధిగిణతోం తధిగిణతోం
అన్నదీ చిన్నది - వెళ్ళరా అన్నది రావుడో దేవుడో వదిలిపెట్టు
॥పప్పు॥

అతడు : కుర్రకారు జోరుమీద - చిర్రు బుర్రు లాడుకుంటూ
గుస గుస గుస గుస జారుకుంటే
తధిగిణతోం తధిగిణతోం తధిగిణతోం తధిగిణతోం
అన్నదా సొగసు ఆగదీమనసు-

ఆమె : వేళ గాని పాళ గాని తాళమేల-
వెర్రి మొర్రి ఈలలేస్తే తాళజాల
తధిగిణతోం తధిగిణతోం తధిగిణతోం తధిగిణతోం
అన్నదీ చిన్నదీ - వెళ్ళరా అన్నది
రాముడో దేవుడో వదిలిపెట్టు ॥పప్పు॥

రచన: పాట - 4 పాడినవారు:

వేటూరి సుశీల, బాలసుబ్రహ్మణ్యం

ఆమె : అసలే చిన్నదాన్ని - కసిగా వున్నదాన్ని
అర్ధరాత్రి మేళమైతే సంకురాత్రి
తెల్లవారి తాళమేస్తే శివరాత్రి
జంగ్లా జం జం - జంగ్లా జం జం - జంగ్లా జం జం జా...

అతడు: అసలే గడుసువాణ్ణి - అందులో గట్టివాణ్ణి
అర్ధరాత్రి మేళమైతే - సంకురాత్రి
తెల్లవారి తాళమేస్తే శివరాత్రి
జంగ్లా జం జం - జంగ్లా జం జం - జంగ్లా జం జం జా...

అతడు: ఇప్పుడు పిల్లా నా కిల్లానా మోజానంటే అంతే
తానా అంటే తందానా అనకుంటే గల్లంతే
అసలే వేటగాణ్ణి - అందులో పిటుగాణ్ణి

ఆమె : ఉరిమే మబ్బు రాకు రాకు రాకు ఉలిక్కి పడతాను
తరిమే పిడుగై రాకు రాకు రాకు గతుక్కు మంటాను
అతుక్కుపోతాను...

అతడు : వయసొచ్చి వగ్గె పొంగుతువుంటే - వాలయ్యేడమే మందు
పీటికి మాటికి పందెమ్మేసెనంటే తల్లకిందు
అసలే ఆటగాణ్ణి - అందులో దీటుగాణ్ణి...

ఆమె : ఒకటే కసిగా అదిపాడపొంకు - ఉలుక్కు పోతాను
పొంగే వయసు పైకి పైకి రాకు - ఉలుక్కు మంటాను
పలక్క చెబుతాను...

రచన: పాట - 5 పాడినవారు:
పేటూరి బాలసుబ్రహ్మణ్యం, జానకి

కోరస్ : రామాయణం దివ్య ప్రేమాయణం
సర్వదీనావనం నిత్య పారాయణం

1 అతడు : రామబ్రహ్మను రాముడెందుకే - రావే సీతాభామినీ
రాముడికేవే పదితలకాయలు - వాడికి తెలుసా రాక్షసమాయలు

ఆమె : తలలెన్నుంటేనేం రావణా - నీ తలపన్నీ వాడింటగా
కూలిన ఆ తాటక మారీచులు - నీ కులవిశ్వాసం మరిచేవా
ముక్కూ చెవులూ తెగిన శూర్పణఖ - ముద్దుల చెల్లెలు
అది మరిచేవా

1 అతడు : అయ్ వదరకే సీతా వదరకే ఆడి వదరకే
గడువిస్తుంటిని రేపటి వరకు వస్తా రేపొస్తా - నీ పని చూస్తా

2 అతడు : అమ్మా సీతా సతీమణీ నా సాష్టాంగ దండప్రణామాలు
శ్రీరాముడంటినే తల్లీ - ఆనవాలుగా అందుకోవే
ఆ శ్రీరామ చంద్రుని ముద్రిక
సంతసించవమ్మా తల్లీ - ఈ లంక చెర ఎన్నాళ్ళమ్మ తల్లీ
చెరబాపె స్వామి రాక తప్పదు - రావణుడు నేలకూలక తప్పదు

1 అతడు : ఎవడురా మర్కట నీవు - మతిలేక మా లంకజొచ్చినావు

2 అతడు : శ్రీరామబంటును నేను - మా తల్లి సీతమ్మజాడ తెలియగవచ్చినాను

1 అతడు : ఏమిరా ఆ రామకార్యం - ఏమిరా నీ కోతి చౌర్యం

2 అతడు : ధర్మమార్గము ననుసరించి - స్వామికి సీతమ్మను అప్పగించి
శరణు కోరితే నీకు మంచి లేదా - మరణమొకటే నీకు శాస్తి
దహనం దహనం లంకాదహనం
లంకాపై భవనాశనం - రావణ దర్ప వినాశనం

కోరస్ : దహనం దహనం లంకాదహనం - లంకాపై భవనాశనం
రావణదర్ప వినాశనం
రామజయం శ్రీరామ జయం - రామజయం శ్రీరామ జయం
రామజయం శ్రీరామ జయం - రామజయం శ్రీరామ జయం

రచన పాట - 6 పాడినవారు :
వేటూరి బాలసుబ్రహ్మణ్యం, రమేష్

1అతడు : అపూర్వ సహోదరులం అనురాగ సుధాయుధులం

ఇద్దరు : ఇద్దరు కలసిన ఈ ఉదయం సూర్య చంద్రోదయం

1అతడు : అమ్మ అనే రెండు శిరాలు అన్నదమ్ముల రూపాలు
గంగా యమునా సంగమించిన కౌగిలి గుడిలో దీపాలు

2అతడు : అనురాగంలో దేవుడు రాసిన అట్టితెలుగు కీర్తన
అన్నా అన్నా అన్నా

1అతడు : అనుబంధానికి దేవుడు చేసిన అపురూప కల్పన
తమ్ముడు మా తమ్ముడు

ఇద్దరు : ఇద్దరు కలిసిన ఈ ఉదయం మమతకు మహోదయం

2అతడు : ఇన్నాళ్ళకు ఆ దేవుడు నాకో తీయని వరమిచ్చాడు
నా అన్న వాడు లేడనుకుంటే, అన్నీ తానైవచ్చాడు ..
అన్నీ తానైవున్నాడు..

1అతడు : ఇన్నాళ్ళకు ఈ రాముడుకి ఒక తమ్ముడు తోడైవచ్చాడు
నా అయోధ్యలో అడవి దారిలో తోడూ నీడై వచ్చాడు
తొలకరి ఆశలు తెచ్చాడు

ఇద్దరు : ఇద్దరు కలిసిన యీ ఉదయం ప్రేమకు హిమాలయం ...

రచన: పాట - 7 పాడినవారు:
వేటూరి సుశీల, బాలసుబ్రహ్మణ్యం

అతడు: సీతాకాలం వచ్చింది రామా రామా
చిమ చిమ లాడింది ప్రేమ ప్రేమ
జివ్వు జివ్వు మన్నాది సిగ్గూ సిగ్గా
వద్దు వద్దు అన్నాది హద్దు హద్దు ॥సీతా॥

అతడు: వణక్కు వణక్కు వణక్కు వణక్కు నేనున్నా తోడు
సణక్కు గొణక్కు వణక్కు మిణక్కు నేనే నీ గూడు
వెచ్చ వెచ్చనీ ముద్దిస్తా ముచ్చటేమిటో ఆడేస్తా
అందమైనదీ అందు కోనిది అచ్చ తెలుగులో అడిగేస్తా ...

ఆమె: పులిమీద పుట్రమ్మ వీడు
చలిమీద ఉన్నాడు చూడు
చలిగాలి వీస్తుంది ఆ చూపులో
ఇటు గాలి అటు సోకె నా పిలుపులో

ఆమె: చినుక్కు చినుక్కు చినుక్కు చినుకులు పడుతుంటే
చిటుక్కు చిటుక్కు చూపులు చిటికెలు వేస్తుంటే
వయసు పయసునై వాటేస్తా మనసు చాటున చాటేస్తా
మంచు కొండలో సీత ఎండలో మంచమేసి చలిమంటేస్తా

అతడు: చెలి చూపు చలి కన్నా వేడి
నడిరేయి కూసింది కోడి
తెల్లారి పోవాల ఈ చుక్కతో
పరువాల పొచ్చుల్లో దుప్పట్లలో... ॥సీతా॥

ఆంధ్రా	:	విజయా పిక్చర్స్
నెల్లూరు	:	కళ్యాణి పిక్చర్స్
రాయలసీమ	:	వి. యమ్. సి. ఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్సు
నైజాం	:	శ్రీ నేషనల్ ఆర్టు పిక్చర్సు

శ్రీ గాయత్రీ ప్రెస్, విజయవాడ-11, ఫోన్ : 77064.








రౌడీరాముడు
కొంటెకృష్ణుడు